క్లుప్తంగా

ధాన్యం. గేదెలకు ఆహారం



జగిత్యాలరూరల్: వరి ధాన్యం తూకం వేయడంలో జాప్యం జరుగుతుండటంతో రైతులు ఎండ తీవ్రత తట్టుకోలేక పోతున్నారు. మధ్యాహ్నం కొనుగోలు కేంద్రాల్లో ఉండలేక ఇళ్లకు వెళ్తున్నారు. ఈ క్రమంలో శనివారం సంగంపల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని గేదెలు తింటూ కనిపించాయి.

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం



కోరుట్ల రూరల్: సివిల్స్‌లో ఆలిండియా 132 ర్యాంకు సాధించిన అయిలాపూర్‌కు చెందిన ఏనుగు శివమారుతి రెడ్డిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమొరెడ్డి కరమ్, విజయ్ ఆజాద్‌లు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి, ఏలేటి శశిధర్ రెడ్డి, షేర్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సురక్ష దివస్‌కు ట్రాఫిక్ ఆంక్షలు

జగిత్యాలక్రైం: రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్ష దివస్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్సై రాము ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పార్క్ ఎదుట సభావేదిక ఏర్పాటు చేసినందున ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు ట్రాఫిక్‌ను బైపాస్ రోడ్డు మీదుగా మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు.

శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం



కథలాపూర్: బీమారం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేపట్టారు. సర్పంచు అరుణ, ఎంపీటీసీ సభ్యుడు అర్జున్, ఉపసర్పంచు రాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయ వార్షికోత్సవం



మెట్‌పల్లి: పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మైలారపు లింబాద్రి, నాంపల్లి కృష్ణయ్య, వెలగందుల జలందర్, ప్రభాకర్, రాజమౌళి తదితరులున్నారు.

నూతన కార్యవర్గం



జగిత్యాల: అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల పట్టణ అధ్యక్షుడిగా గుడిసె వెంకటరాజం ఎన్నికయ్యారు. శనివారం జిల్లా అధ్యక్షుడు మల్లేశ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ప్రకాశ్, రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మల్లేశ్, కొమురయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, మల్లయ్య, రూరల్ మండల యూత్ అధ్యక్షునిగా దిలీప్‌లను ఎన్నుకున్నారు.

వ్యవసాయ విద్యార్థుల సైకిల్ ర్యాలీ

జగిత్యాల అగ్రికల్చర్: పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా శనివారం కళాశాల నుంచి సారంగాపూర్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ భారతి భట్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత్ బచావో సదస్సుకు రండి

జగిత్యాలటౌన్: భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ప్రజాసంఘాల జేఏసీ నాయకుడు పేట భాస్కర్ ఆరోపించారు. సెక్యులరిజాన్ని కాపాడేందుకు ఈ నెల 10న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, జనసేన జిల్లా కో–ఆర్డినేటర్ బెక్కం జనార్దన్, భారత్ బచావో జిల్లా కో–ఆర్డినేటర్ పిట్టల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకునేట్టు

- చిత్రలేఖనంలో కోరుట్ల విద్యార్థిని ప్రతిభ
- ఆన్‌లైన్ చిత్రకళా పోటీల్లో ప్రశంసాపత్రాలు
- కరోనాపై గీసిన బొమ్మకు ద్వితీయ బహుమతి

కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణంలోని వినోభా రోడ్‌కు చెందిన 14 ఏళ్ల అల్లె హర్షిత ఆకట్టుకునేలా పలు చిత్రాలు గీస్తూ అందరి మన్ననలు పొందుతోంది. ఆరో తరగతి చదివేటప్పుడు యూట్యూబ్‌లో పలువురు గీసిన బొమ్మలను చూసి, ప్రేరణ పొంది, తానూ గీయడం మొదలుపెట్టింది. వాటిని చూసిన ఆమె తల్లిదండ్రులు సతీశ్–కావ్యశ్రీలు మెచ్చుకున్నారు. హర్షితకు చదువుతోపాటు చిత్రలేఖనంలోనూ ప్రోత్సాహం అందించారు. ఈ క్రమంలో హర్షిత ఆన్‌లైన్‌లో పలు చిత్రలేఖన పోటీల్లో పాల్గొని, బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకుంది.



హర్షిత ఆర్ట్..



రాష్ట్రస్థాయికి ఎంపిక

- తొమ్మిదో తరగతి పూర్తి చేసిన హర్షిత కరోనా సమయంలో ఆన్‌లైన్ పోటీలు నిర్వహించగా కరోనాను తొక్కేస్తున్న వినాయకుడి చిత్రం గీసింది. ఇది రెండో బహుమతికి ఎంపికవడంతో రూ.2 వేల ప్రైజ్‌మనీ గెలుచుకుంది. ఏటా ఎన్టీపీసీ యాజమాన్యం ఆన్‌లైన్‌లో పోటీలు నిర్వహిస్తోంది. 2022లో జరిపిన పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. వేసవి సెలవుల్లో ఆర్ట్‌పై ఆసక్తితో చిత్రాలు గీసి, గుర్తింపు పొందింది. ఆన్‌లైన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి, ప్రశంసాపత్రాలు అందుకుంది.





హర్షిత గీసిన చిత్రాలు

ఎమ్మెల్యే అభినందన..

- హర్షిత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఫొటో గీసి, ఆయనకు బహుమతిగా అందించింది. భవిష్యత్‌లో చిత్రలేఖనంలో గొప్పగా రాణించాలని చెప్పి, శాలువాతో ఎమ్మెల్యే ఆమెను సన్మానించారు. పిల్లల ఆసక్తి తెలుసుకొని, ఆ రంగంలో ప్రోత్సహిస్తే ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థినితోపాటు ఆమె తల్లిదండ్రులను అభినందించారు.

అందుకున్న ప్రశంసాపత్రాలు..	
1. ఇండియన్ ఆర్ట్ కాంటెస్ట్	2021
2. ఆర్ట్ కాంటెస్ట్	2021
3. బెస్ట్ ఆర్టిస్ట్ సీజన్–1	2021
4. స్టేట్ లెవెల్ పేయింటింగ్	2022

గొప్ప ఆర్టిస్ట్ కావాలన్నదే లక్ష్యం



నాకు చిత్రలేఖనం అంటే చాలా ఇష్టం. ఉన్నత చదువులు కూడా చదువుతా. భవిష్యత్‌లో గొప్ప ఆర్టిస్ట్ కావాలన్నదే నా లక్ష్యం. ఆ దిశగా ముందుకు సాగుతాను. – అల్లె హర్షిత, కోరుట్ల

‘గోదావరి హారతి’ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వెంకటరమణ

జగిత్యాలటౌన్: గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 8 వరకు నిర్వహించనున్న యాత్రను విజయవంతం చేయాలని గోదావరి హారతి రాష్ట్ర కో–కన్వీనర్, యాత్ర రాష్ట్ర రూట్ ఇన్‌చార్జి క్యాతం వెంకటరమణ కోరారు. శనివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరి మహాహారతి వ్యవస్థాపక చైర్మన్ పి.మురళీధర్‌రావు నేతృత్వంలో కొనసాగనుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఈ నెల 5న ఇబ్రహీంపట్నం మండలంలోని కొండాపూర్‌లో ప్రవేశించి, ధర్మపురి మండలంలోని రాయపట్నంలో ముగిసి, మంచిర్యాల జిల్లాలో ప్రవేశిస్తుందని చెప్పారు. హిందూవాహిని ప్రాంత సంపర్క్ వేముల సంతోష్, విశ్వహిందూ పరిషత్ నగర ఉపాధ్యక్షుడు తవుటు రామచంద్రం పాల్గొన్నారు.

మల్లాపూర్: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని మురళీధర్‌రావు నేతృత్వంలో 2012 నుంచి గోదావరి హారతి యాత్ర నిర్వహిస్తున్నామని బీజేపీ మల్లాపూర్ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలి వద్ద శనివారం గోదావరి హారతి పోస్టర్లను ఆవిష్కరించారు. నదులను పరిరక్షించాలన్న లక్ష్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం రాష్ట్రంలోని కందకుర్తి(బాసర) నుంచి భద్రాచలం వరకు 6 రోజులపాటు 800 కిలోమీటర్ల కొనసాగుతుందన్నారు. ఈ నెల 5న గోదావరి హారతి రాష్ట్ర కో–కన్వీనర్ క్యాతం వెంకటరమణ నేతృత్వంలో మల్లాపూర్ మండలంలోని గోదావరి తీరప్రాంతానికి చేరుకుంటుదని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బజరంగ్‌దళ్ నాయకులు ఏలేటి లక్ష్మారెడ్డి, గడ్డం సదాశివారెడ్డి, ఖాసీంరెడ్డి, దేవయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రామ్‌లు జయంతి



రక్తదానం చేస్తున్న యువకులు

మెట్‌పల్లి: మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌లు జయంతిని మెట్‌పల్లి పట్టణంలో శనివారం నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా పలువురు యువకులు రక్తదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే జ్యోతక్క, నాయకులు కొమొరెడ్డి కరం, విజయ్, వాకిటి సత్యంరెడ్డి, ఎర్రోళ్ల హన్మాండ్లు, యామ రాజయ్య తదితరులున్నారు. వేంపేటలో రామ్‌లు జయంతి నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తైక్వాండో నేర్చుకోవాలి



క్రీడాకారులకు పతకాలు అందిస్తున్న చైర్మన్ శ్రీనివాస్

జగిత్యాల: చిన్నారులు సెల్‌ఫోన్లు, టీవీలకు అలవాటుపడొద్దని, తైక్వాండో విద్య నేర్చుకుంటే భవిష్యత్ బాగుంటుందని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో వేసవి తైక్వాండో శిక్షణ శిబిరం ముగియగా క్రీడాకారులకు శనివారం పతకాలు అందజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కృష్ణ, కౌన్సిలర్ జగదీశ్, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలి



పెంబట్లలో ర్యాలీ తీస్తున్న సెక్టోరియల్ అధికారులు, టీచర్లు, విద్యార్థులు

సారంగాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతోపాటు, అనుభవజ్ఞులైన టీచర్లు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని బడిబాట జిల్లా సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ, మహేశ్‌లు కోరారు. శనివారం కోనాపూర్, పెంబట్ల, లక్ష్మీదేవిపల్లి, రేచపల్లిల్లో బడిబాట నిర్వహించి, విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడారు. ఎంఈవో భీమయ్య, హెచ్‌ఎంలు జానకి, శ్రీదీప్, రవీందర్‌రావు, గోవర్ధన్ ప్రసాద్, శంకర్, నర్సింహమూర్తి, శంకరయ్య, శ్రీలత ఉన్నారు.

మెట్‌పల్లి: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం, స్కాలర్‌షిప్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. హెచ్‌ఎంలు రామేశ్వర్, రాజనర్సయ్య, టీచర్లు న్నారు.

ధర్మపురి: ధర్మపురితోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట, మన ఊరు–మన అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాలను శనివారం ప్రారంభించారు. ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్యను పెంచేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలింతలు, గర్భిణులు, పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

మల్లాపూర్: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలల్లోనే పిల్లలను చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి అన్నారు. శనివారం చిట్టాపూర్‌లో నిర్వహించిన అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వెంట సర్పంచు సాయికుమార్, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి తదితరులున్నారు.

పెగడపల్లి: తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని టీచర్లు కోరారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ప్రారంభించారు. చిన్నారులు, తల్లిదండ్రులతో ర్యాలీలు చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

పెగడపల్లి: రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే ఎన్నికల్లో రెడ్ల సత్తా చాటుతాన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో ఈ నెల 6న కరీంనగర్‌లో నిర్వహించే హలో రెడ్డి.. చలో కరీంనగర్ సభకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. రెడ్డి కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సంఘం పెగడపల్లి మండల అధ్యక్షుడు కాటం నర్సింహారెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్మపురిలో సంతలకు వేలం

ధర్మపురి: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ ఆధ్వర్యంలో సంతలకు శనివారం వేలంపాట నిర్వహించారు. రోజువారీ మార్కెట్‌ను ధర్మపురికి చెందిన తిరుమందాస్ సత్తన్న రూ.2.90 లక్షలకు, శనివారం సంతను ముడుసుల గంగాధర్ రూ.2.70 లక్షలకు దక్కించుకున్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల: మండలంలోని తాటిపల్లి బాలికల గురుకులంలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పత్తెం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తెలుగు, హిందీ, ఇంగ్లిష్, గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం, జంతుశాస్త్రం పోస్టులకు సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ చేసి, బీఈడీతోపాటు అనుభవం ఉండాలన్నారు.

సిరికొండలో ఆరోగ్య సర్వే

కథలాపూర్: మండలంలోని సిరికొండలో శనివారం కరీంనగర్‌కు చెందిన చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటా ఆరోగ్య సర్వే నిర్వహించారు. వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. వారి ఆరోగ్య వివరాలు నమోదు చేశారు. గ్రామంలోని 953 మంది ఇళ్లకు వెళ్లి, ఆరోగ్య పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలను వివరించారు. సర్పంచు గాండ్ల వీణ, ఎంపీటీసీ సభ్యురాలు దొప్పల హైమావతి, ఎండీ.ముజీబ్, దశాగౌడ్, రాజు పాల్గొన్నారు.

హాస్య గ్రంథాలు అందజేత



జగిత్యాల: జగిత్యాలకు చెందిన రచయిత, ఎస్‌కేఎల్‌ఎస్‌ఆర్ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల చైర్మన్ ఎంవీ నర్సింహారెడ్డి రచించిన హాస్య గ్రంథాలను కళాశాల అధ్యాపకులు శనివారం అదనపు కలెక్టర్ లతకు అందజేశారు. వాటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఏర్పాటు చేయాలని కోరారు. కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాల్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కాలువలో పూడిక తొలగింపు

కోరుట్ల రూరల్: కల్లూరు శివారు పాలకుంట చెరువు సమీపంలోని కాలువలో ఉపాధి కూలీలు, రైతులు శనివారం పూడిక తొలగించారు. వాగు నీటితో చెరువు నింపడం ద్వారా పంటలకు, పశువులకు ఉపయోగకరంగా ఉంటుందని సర్పంచు వనతడుపుల అంజయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు చిట్నేని లత, ఉప సర్పంచ్ సంకె రాకేశ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే రైతులకు ప్రోత్సాహం

- దేశానికి అన్నం పెట్టే స్థాయికి..
- రైతును రాజు చేయడమే లక్ష్యం
- అన్నదాతల కోసం అనేక పథకాలు
- ఎమ్మెల్యేలు రమేశ్‌బాబు, సంజయ్‌కుమార్, రవిశంకర్, విద్యాసాగర్‌రావు
- జిల్లాలో ఘనంగా రైతు దినోత్సవం





భూషణరావుపేటలో ఎడ్లబండిపై ఎమ్మెల్యే రమేశ్‌బాబు, సారంగాపూర్: ఎమ్మెల్యే సంజయ్‌కుమార్





తిర్మలాపూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె, కోరుట్లరూరల్: కోడిగుడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల



విట్టంపేట: బతుకమ్మ ఆడుతున్న మహిళా రైతులు



పెగడపల్లిలో రైతులను సన్మానిస్తున్న నాయకులు

కథలాపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే రైతులకు ప్రోత్సాహం లభించిందని వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం కథలాపూర్ మండలంలోని భూషణరావుపేటలో వేడుకలు నిర్వహించారు. 200 ట్రాక్టర్లు, 50 ఎడ్లబండ్లతో భారీ ర్యాలీ చేపట్టారు. వరదకాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా కలిగోట సూరమ్మ ప్రాజెక్టును నీటితో నింపే పనులకు రూ.704 కోట్లు బ్యాంకు రుణానికి వచ్చే నెలలో ఆమోదం వస్తుందన్నారు. రాళ్లవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి నిధులు వచ్చాయని పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భూమయ్య తదితరులున్నారు.

మేడిపెల్లి మండలంలో..

మండలంలో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ సీఈవో రామానుజాచార్యులు, తహసీల్దార్ ఎండీ.బషీరొద్దీన్, ఎస్సై చిరంజీవి, ఏవో త్రివేదిక తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: రాష్ట్రంలో సాగు విస్తీర్ణం మూడింతలు పెరిగి, మన రైతన్న దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగాడని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం సారంగాపూర్, కోనాపూర్, బీర్‌పూర్ మండలంలోని బీర్‌పూర్, కండ్లపల్లి రైతువేదికల్లో రైతు దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ జమున, జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ రాంచందర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రమణ తదితరులున్నారు.

కొండగట్టు: రైతును రాజు చేయడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. కొడిమ్యాల, తిర్మలాపూర్, నల్లగొండ, పూడూర్ క్లస్టర్ల రైతు వేదికల్లో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ స్వర్ణలత, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణారావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: పెగడపల్లి, నంచర్ల, ఎల్లాపూర్ క్లస్టర్ గ్రామాల్లో అధికారులు, నాయకులు ఎడ్ల బండ్లతో ర్యాలీగా రైతువేదిక భవనాలకు చేరుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించారు. వాణిజ్య పంటలు సాగు చేస్తున్న పలువురు రైతులను సన్మానించారు. జెడ్పీటీసీ సభ్యుడు రాజేందర్‌రావు, ఎంపీపీ శోభ, ఏఎంసీ చైర్‌పర్సన్ నిర్మల, వైస్ ఎంపీపీ గంగాధర్, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపీడీవో పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు కొత్తదాంరాజుపల్లి, మొగిలిపేట, ముత్యంపేట, చిట్టాపూర్‌లలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఏవో లావణ్య, వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: చౌలమద్ది రైతు వేదికలో దశాబ్ది ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్, డీఎస్పీ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. విట్టంపేట, మెట్లచిట్టాపూర్ గ్రామాల్లో మహిళా రైతులు బతుకమ్మ ఆడారు. అనంతరం రైతులను సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: రైతుల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలం నాలుగు క్లస్టర్లలోని గొధూర్, వర్షకొండ, వేములకుర్తి, ఇబ్రహీంపట్నంలలో రైతు వేదిక భవనాల వద్ద రైతు దినోత్సవం నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో 5 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతు తీగల ఆశోక్‌రెడ్డితోపాటు ఓ మహిళా రైతును ఎమ్మెల్యే సన్మానించారు. ఆర్‌డీవో వినోద్‌కుమార్, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ జాజాల భీమేశ్వరి, ఎంపీడీవో ప్రభు, పొలాస వ్యవసాయ సహాయ సంచలకులు రామకృష్ణ, ఏవో దీపిక పాల్గొన్నారు.

స్టాళ్ల ఏర్పాటు

కోరుట్ల రూరల్: కోరుట్ల పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం విద్యార్థులు శనివారం స్టాళ్లు ఏర్పాటు చేశారు. పైడిమడుగు, ఇబ్రహీంపట్నంలో వివిధ రకాల కోడిగుడ్లు, గడ్డి ప్రదర్శనకు ఉంచారు. కోళ్ల జాతులు, అజోళ్ల పశుగ్రాస ఉత్పత్తి, ఆవుల్లో పిండ మార్పిడి ద్వారా మేలైన దూడల ఉత్పత్తి విధానంపై రైతులకు అవగాహన కలిపంచారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, అడిషనల్ కలెక్టర్ మకరంద్ మేలైన పశుగ్రాసం, ఖనిజ లవణ మిశ్రమాన్ని విశ్వవిద్యాలయం తరఫున రైతులకు ఉచితంగా అందించారు. విశ్వవిద్యాలయ అసోసియేట్ డీన్ ఆచార్య మాధవరావు, ప్రొఫెసర్లు, సిబ్బంది ఉన్నారు.

బుగ్గారం: శెకెల్ల, బుగ్గారం గ్రామాల్లోని రైతువేదికల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శెకెల్లలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, బుగ్గారంలో జెడ్పీటీసీ సభ్యుడు రాజేందర్, ఎంపీపీ రాజమణిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్పెషల్ ఆఫీసర్లు వెంకటరమణ, సురేష్, తహసీల్దార్ ఫారుఖ్, వైస్ ఎంపీపీ సుచేందర్ తదితరులున్నారు.

‘రైతు దినోత్సవం పేరిట హంగామా’

జగిత్యాల అగ్రికల్చర్: కష్టాల్లో ఉన్న రైతుల కన్నీళ్లు తుడవాల్సింది పోయి రైతు దినోత్సవం పేరిట హంగామా చేస్తున్నారని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ నాయకుడు పన్నాల తిరుపతి రెడ్డి ధ్వజమెత్తారు. జాబితాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ధాన్యం విక్రయంలో రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. రైతుల నడ్డివిరిచే ప్రభుత్వం రైతు దినోత్సవం చేపట్టడం సిగ్గుచేటన్నారు. పేరురు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టి, రైస్‌మిల్లర్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో ఇద్దరు లబ్ధిదారులకు రూ.38 వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను సర్పంచు గుడిసె శ్రీమతి శనివారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు మల్లీశ్వరి, ఉపసర్పంచు రమేశ్, మండల కో–ఆప్షన్ సభ్యురాలు ఎండీ.బీబా పాల్గొన్నారు.